ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 291 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శుక్రవారం 30 జనవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# గ్లోబల్ మ్యాప్‌లో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యం

## అదృష్టంతో విజయం వరించదు

### కృషి, లక్ష్యం ఉంటేనే సాధ్యం.. హార్వర్డ్‌లో భారతీయ విద్యార్థులతో సీఎం రేవంత్



**హైదరాబాద్, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

విజయం అనేది అదృష్టం వల్ల రాదని.. నిరంతర కృషి, లక్ష్యం పట్ల స్పష్టత ఉంటేనే సాధ్యమని తన విజయ మంత్రాన్ని సిఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో విద్యార్థులకు బోధించారు. భారతీయ విద్యార్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు సిఎం రేవంత్ క్యాంపస్‌ను సందర్శించారు . ఈ మేరకు విద్యార్థులతో తన ఆలోచనలను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎలా అధిగమించాలో విద్యార్థులకు దిశానిర్దేశర చేశారు. విజన్ తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టడమే తన ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కేవలం ఐటీ హబ్‌గానే కాకుండా అన్నిరంగాల్లో నూ మేటిగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. తన పర్యటనలో భాగంగా సీఎం పలు కీలక సమావేశాలు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ముఖ్యంగా ..మిగతా 2లో

# కేసీఆర్‌కు సిట్ నోటీసులు

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం..




ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయన పీఏకు నోటీసులు అందజేశారు.

**హైదరాబాద్, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

మధ్యాహ్నం 3 గంటలకు అందుబాటులో ఉండాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమ నిఘాపై ఆరా తీయనున్నారు. కాగా, ఈ కేసులో ఇప్పటికే కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులను సిట్ అధికారులు విచారించిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో ..మిగతా 2లో

**కక్షపూరిత రాజకీయాలకు పరాకాష్ట** 2

రేవంత్ ప్రభుత్వ తీరుపై హరీష్ రావు ఆగ్రహం

## గాలి నాణ్యత పర్యవేక్షణకు రాష్ట్రంలో

# 40 కొత్త స్టేషన్లు

- పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి
- నివాస ప్రాంతాల్లోని పరిశ్రమలతో భద్రత, ఆరోగ్య ప్రమాదాలు
- త్వరలో గాలి నాణ్యత డాష్ బోర్డులను ప్రారంభిస్తాం
- కాలుష్య ఫిర్యాదులపై వేగంగా స్పందించేందుకు ప్రత్యేక బృందాలు
- గాలి నాణ్యత సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది అందుకే ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో శాస్త్రీయ విధానాన్ని అనుసరిస్తుందనీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ ముందుకు వెళుతుందని అన్నారు. రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి విభాగం లో 'గాలి నాణ్యత సూచీ మరియు గాలి నాణ్యత నిర్వహణ' అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సు స్పష్టమైన, ఉన్నత లక్ష్యం ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం స్వచ్ఛమైన గాలి అన్నారు. నేడు తెలంగాణ ..మిగతా 2లో



గద్వాల జిల్లా సీనియర్ నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసులుకు నియామక పత్రం అందజేస్తున్న తెలంగాణ జాగృతి సమితి అధ్యక్షురాలు కవిత

## తెలంగాణ జాగృతి సమితిలో చేరిన గద్వాల జిల్లా సీనియర్ నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసులు

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సమక్షంలో చేరిన వడ్డేపల్లి శ్రీనివాసులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 29(ప్రభాత ఉదయం)**

గద్వాల జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసులు తెలంగాణ జాగృతి సమితి తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వడ్డేపల్లి శ్రీనివాసులకు కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఏఐఎఫ్ బి, జాగృతి ఉమ్మడి అభ్యర్థిగా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో వడ్డేపల్లి శ్రీనివాసులు ప్యానల్ పోటీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ , ఏఐఎఫ్ బి పొలిట్ బ్యూరో ప్రసాద్ లు పాల్గొన్నారు.

# గిరిజనుల మహాకుంభమేళా మేడారం జాతర





### దేశంలనే అతి పెద్ద గిరిజన పండగ

### కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం

### కిషన్‌రెడ్డితో కలసి గద్దెల వద్ద మంత్రుల ప్రత్యేక పూజలు

**మేడారం, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

మేడారం సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రత్యేకంగా గద్దెలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయ ప్రధాన ద్వారం వద్ద కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం పలికారు. గిరిజన సంప్రదాయ డోలు,డప్పుల నడుమ ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించారు. తదనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి ..మిగతా 2లో

# గిరిజనుల మహాకుంభమేళా మేడారం జాతర

మొదటి పేజీ తరువాయి...

జువల్ ఓరం మాట్లాడుతూ, సమ్మక్కసారక్క జాతర దేశంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఇది గిరిజనుల మహాకుంభంగా నిలుస్తోంది. సుమారు 20 ఏళ్ల క్రితం నేను ఇక్కడికి వచ్చాను. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు మళ్లీ ఈ పవిత్ర జాతరకు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు అందిస్తోందని తెలిపారు. జాతర నిర్వహణకు సహకరిస్తూనే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు పాత మిత్రులని, పార్లమెంటులో కలిసి పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. గిరిజన సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ధర్తీ ఆబా గిరిజన గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద 1 లక్ష కోట్లుపీఎం జన్-మన్ యోజన కింద 24,000 కోట్లు, తెలంగాణకు 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో గిరిజన వ్యవహారాల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటై, తొలి క్యాబినెట్ మంత్రిగా తాను బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. భగవాన్ బిర్సా ముండా వంటి గిరిజన వీరుల త్యాగాలను దేశం గౌరవిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ జాతర గిరిజన ప్రజల అతిపెద్ద పండుగ. నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా వివిధ



రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు ఇక్కడికి వస్తారని తెలిపారు. జాతర ఏర్పాట్లలో భాగస్వాములైన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ములుగు, లక్నవరం, మేడవరం, తాడ్వాయి, బొగత జలపాతం ప్రాంతాల పర్యాటక అభివృద్ధికి 80 కోట్లు, రామప్ప దేవాలయ అభివృద్ధికి 140 కోట్లు, ఈ ఏడాది జాతర నిర్వహణకు 3.70 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సమ్మక్క-సారక్క పేరుతో 890 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుందని, పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. త్వరలో ప్రధాని చేతుల మీదుగా ప్రారంబించు కుంటామని వెల్లడించారు. లక్షలాది మంది వచ్చే ఈ మహాజాతరలో భక్తులకు కనీస వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ, అంకితభావంతో పనిచేస్తున్న అధికారులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

# కేసీఆర్‌కు సిట్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి...

భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం నోటీసులు ఇచ్చింది. ఈ కేసు విచారణలో భాగంగా క్షేత్రస్థాయిలో ఆధారాలను సేకరించిన సిట్ అధికారులు.. నేరుగా కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించింది. ఈ మేరకు సిట్ అధికారులు హైదరాబాద్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయన పీఏకు నోటీసులు అందజేశారు. మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉండాలని నోటీసుల్లో పేర్కొన్నారు. 65 ఏళ్లు పైబడిన దృష్ట్యా కేసీఆర్‌కు విచారణ సమయంలో స్టేషన్ హాజరు ప్రత్యేక మినహాయింపునిచ్చారు. జూబ్లీహిల్స్ స్టేషన్‌కు రావొచ్చు లేదంటే.. హైదరాబాద్‌లోని మరో ప్రాంతాన్ని సూచించవచ్చునని నోటీసుల్లో సిట్ అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ అగ్రనేతలను సిట్ విచారించింది. మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ ఎంపీ సంతోష్ రావులను ఇప్పటికే సిట్ అధికారులు ప్రశ్నించారు. వీరి నుంచి సేకరించిన వివరాలు, అలాగే ప్రస్తుతం జైలులో ఉన్న పోలీసు అధికారుల వాంగ్మూలాల ఆధారంగా కేసీఆర్‌ను విచారించాల్సిన అవసరం ఉందని సిట్ భావిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిఘా పరికరాల వినియోగం, రాజకీయ నేతల ఫోన్ల నిఘాపై ప్రధానంగా ఈ విచారణ సాగనున్నట్లు తెలిసింది.

మరోవైపు, ఈ చర్యను బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్య అని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే.. కోర్టు ఆదేశాలు, సిట్ విచారణలో వెలుగు చూసిన వాస్తవాల ప్రకారమే తాము ముందుకు వెళ్తున్నామని దర్యాప్తు సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. రేపటి విచారణలో కేసీఆర్ ఎలాంటి సమాధానాలు ఇస్తారు? సిట్ తదుపరి చర్యలు ఎలా ఉండబోతున్నాయి? అనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

**అసలేంటీ ఫోన్ ట్యాపింగ్ కేసు ..?**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తలు, పౌరుల ఫోన్లను నిబంధనలకు విరుద్ధంగా పర్యవేక్షించారనే ఆరోపణలపై ఈ కేసు సాగుతోంది. ఇంటెలిజెన్స్ విభాగంలోని ఎస్ఐబీ టీం ద్వారా రాజకీయ ప్రయోజనాల కోసం, ఎన్నికల సమయంలో నిధుల తరలింపును గమనించేందుకు సుమారు 1200 మందికి పైగా అక్రమ నిఘా ఉంచినట్లు దర్యాప్తులో వెల్లడైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత సాక్ష్యాధారాలను రూపుమాపేందుకు హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఇప్పటికే డీఎస్పీ ప్రణీత్ రావుతో పాటు పలువురు ఉన్నత స్థాయి పోలీస్ అధికారులను సిట్ (గాxు) అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ విచారణ మాజీ సీఎం కేసీఆర్ సహా కీలక రాజకీయ నేతల చుట్టూ తిరుగుతోంది.

# కక్షపూరిత రాజకీయాలకు పరాకాష్ట

## రేవంత్ ప్రభుత్వ తీరుపై హరీష్ రావు ఆగ్రహం

## మండిపడ్డ పలువురు మాజీ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీచేయడంపై ఆ పార్టీ వర్గాలు మండిపడ్డాయి. ఇది పూర్తిగా కక్షపూరిత రాజకీయమని విమర్శించారు. సిఎం రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలకు పరాకాష్ఠ అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్‌ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే అని హెచ్చరించారు. ఈ మేరకు హరీష్‌రావు తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. కేసీఆర్‌పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్‌రావు తన పోస్టులో పేర్కొన్నారు. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్దకాలంపాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. అలాంటి చరిత్రాత్మక నాయకుడిపై బురద చల్లాలని ప్రయత్నించడం అంటే సూర్యునిపై ఉమ్మి వేసే ప్రయత్నమేనని మండిపడ్డారు. పరిపాలనలో చేతకానితనంతో ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు, సింగరేణి బొగ్గు కుంభకోణం మరకల నుంచి దృష్టి మళ్లించేందుకు, సిట్ పేరుతో నోటీసులు జారీచేయడం రేవంత్ రెడ్డి చిల్లర,



చౌకబారు రాజకీయాలకు పరాకాష్ట అని హరీష్‌రావు విమర్శించారు. ఇలాంటి రాజకీయ వేధింపులతో మున్సిపల్ ఎన్నికల్లో లబ్ది పొందవచ్చని భావించడం రేవంత్‌రెడ్డి రాజకీయ దివాళాకోరు తనానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. చరిత్రను సృష్టించిన నాయకుడు కేసీఆర్ అయితే, ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి అని హరీష్‌రావు మండిపడ్డారు. అధికారం శాశ్వతం కాదని, తెలంగాణ సమాజమంతా కేసీఆర్ వెంటే ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ రాజకీయ వేధింపులకు భయపడే ప్రసక్తే లేదని, ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంపై ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నియంతృత్వ పోకడలకు ఇదే నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ అధికార దుర్వినియోగనికి పరాకాష్ట అని మండిపడ్డారు. పరిపాలన విధివిధానాలు తెలియని వాళ్లు పాలకులుగా ఉండటం దురదృష్టకరమని.. నియంతృత్వ పోకడలకు ప్రజలే అడ్డుకట్టవేస్తారని క్రాంతి కిరణ్ అన్నారు. కేసీఆర్ కీర్తిని దిగజార్చాలనే కుట్రలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ నోటీసులు జారీ చేసిందని మాజీ శాసనసభ్యుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ తెచ్చిన ధీరుడికి కేసులు, కొట్లాట, కోర్టులు కొత్తకాదు అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడిన వీరుడు కేసీఆర్. ఈ కాంగ్రెస్ నేతల సిట్, బొట్‌లకు భయపడబోరన్నారు. న్యాయస్థానాల మీద, వ్యవస్థ మీద నమ్మకం ఉందన్నారు. కమిషన్లు, సిట్‌లు, కేసులులకు అదరం బెదరమన్నారు. బొగ్గు స్కాంపై సమాధానం చెప్పలేకనే సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపారని మాజీ మంత్రి సి.లక్ష్మారెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసులపై ఆయన స్పందించారు. కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష్య సాధింపు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలనా వైఫల్యం, కాంగ్రెస్ వరుస స్కాంల నుంచి దృష్టి మళ్లించేందుకే సిట్ నోటీసులు ఇచ్చిందని ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ నాయకులు సింహాల్లా గర్జిస్తూనే ఉంటారు. కేసీఆర్ వెంట తెలంగాణ సమాజం అంతా ఉంది. మీ కేసులకు, నోటీసులకు భయపడేది లేదు. అక్రమ కేసులపై ప్రజా క్షేత్రంలోనే బీఆర్ఎస్ తేల్చుకుంటుందని స్పష్టం చేశారు.

# గ్లోబల్ మ్యాప్‌లో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో భారతీయ విద్యార్థులతో జరిగిన భేటీ.. రాజకీయ, విద్య, ఆర్థిక వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. సీఎం అమెరికా పర్యటన తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే కాకుండా విదేశాల్లో ఉన్న విద్యార్థులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉంది. విద్యార్థులతో జరిగిన చర్చా గోష్ఠిలో సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధిలో అంతర్జాతీయ ప్రమాణాలను ఎలా పాటిస్తున్నామో చెప్పారు. భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పొందుతున్న ఈ ప్రపంచ స్థాయి విద్య, కేవలం మీ కెరీర్ కోసమే కాకుండా దేశాభివృద్ధికి ఉపయోగపడాలని మార్గనిర్దేశర చేశారు. భారతీయ యువత మేథస్సు ప్రపంచాన్ని శాసిస్తోందని వ్యాఖ్యానించారు. హార్వర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ వేదికలపై హైదరాబాద్, తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన అవకాశాల గురించి ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు.

# గాలి నాణ్యత పర్యవేక్షణకు రాష్ట్రంలో 40 కొత్త స్టేషన్లు

మొదటి పేజీ తరువాయి...

దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటి, హైదరాబాద్ ఐటీ, లైఫ్ సైన్సెస్, తయారీ, ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగింది, ఈ అభివృద్ధి మనకు గర్వకారణం అని తెలిపారు. అదే సమయంలో ఇది మనపై బాధ్యతను కూడా మోపుతుంది అన్నారు. అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణను ఎదురెదురుగా నిలబెట్టలేం, అవి చేతులు కలిపి ముందుకు నడవాలి అని డిప్యూటీ సీఎం అన్నారు. ÷స్థిర అభివృద్ధి ద్వారా మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోందనీ తెలిపారు. అదే సమయంలో జలాశయాల పునరుద్ధరణ, సహజ వనరుల సంరక్షణ, గాలి నాణ్యత మెరుగుదలపై కూడా తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. ఎందుకంటే శుభ్రమైన గాలి లేకుండా జరిగే అభివృద్ధి నిజమైన ప్రగతి కాదు, అది కేవలం ఆలస్యమైన నష్టం మాత్రమే అని వివరించారు. గాలి నాణ్యత ఒక పర్యావరణ సూచీ మాత్రమే కాదు,అది ప్రజారోగ్య సూచీ, అది ఉత్పాదకత సూచీ మరియు అది ఆర్థిక సూచీ కూడా అన్నారు. 2024 'స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయిర్ రిపోర్ట్' సహా ప్రపంచ స్థాయి అధ్యయనాలు ఈ సమస్య తీవ్రతను స్పష్టంగా చూపుతున్నాయి అని తెలిపారు. నేడు గాలి కాలుష్యం, అధిక రక్తపోటు తర్వాత, ప్రపంచంలో మరణాలకు రెండో ప్రధాన కారణంగా మారిందనీ, ప్రతి ఏడాది 80 లక్షలకు పైగా అకాల మరణాలకు ఇది కారణమవుతోంది అన్నారు. ఇది మన పిల్లలను, వృద్ధులను, పని చేసే జనాభాను తీవ్రంగా ప్రభావితం చేస్తోందనీ అన్నారు. ప్రపంచ బ్యాంక్ అధ్యయనం ప్రకారం, గాలి కాలుష్యం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏటా నాలుగు ట్రిలియన్ డాలర్లకు పైగా నష్టం వాటిల్లుతోంది, అందుకే శుభ్రమైన గాలి గురించి మాట్లాడినప్పుడు, మనం మనుషుల జీవితాల గురించి,ఆర్థిక బలంపై, సామాజిక శ్రేయస్సు గురించి మాట్లాడుతున్నాం అన్నారు. హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో ఒకటిగా ఇప్పటికే గుర్తింపు



పొందింది, ఇది మనందరికీ గర్వకారణం,కానీ అదే సమయంలో మన నగర వ్యవస్థలు కూడా అంతే వేగంగా పరిపక్వం చెందాలి అని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం లక్ష్యాధారితమైన, శాస్త్రీయమైన విధానాన్ని అనుసరిస్తోంది అందులో భాగంగా మొదటి అంశం పర్యవేక్షణ అన్నారు. 2024లో గాలి నాణ్యత పర్యవేక్షణ నెట్‌వర్క్‌ను రెట్టింపు చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన పట్టణాల్లో 40 కొత్త స్టేషన్లను ఏర్పాటు చేశాం. దీని ద్వారా రియల్‌టైమ్, విశ్వసనీయ డేటా అందుతుందని తెలిపారు. 2025లో రాష్ట్ర గాలి శుభ్రత కార్యాచరణ ప్రణాళికను రూపొందించాం. వాహనాలు, రోడ్డు ధూళి, నిర్మాణాలు, పరిశ్రమలు, బహిరంగ దహనం వంటి ప్రధాన కాలుష్య మూలాలను ఈ ప్రణాళిక పరిష్కరిస్తోంది. ఇది ఇప్పటికే అమలులో ఉందనీ తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలకు సబ్సిడీలు అందిస్తున్నాం. ఈ-బస్సులు, మెట్రో విస్తరణ ద్వారా ప్రజా రవాణాను బలోపేతం చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఛార్జింగ్ మౌలిక వసతులు నిర్మిస్తున్నాం. పాత, కాలుష్యకర వాహనాలను తొలగించేందుకు రిజిస్టర్డ్ వాహన స్క్రాపింగ్ కేంద్రాలను ప్రారంభించాం అని వివరించారు. పరిశ్రమల ఉద్గారాలను నిరంతర పర్యవేక్షణ వ్యవస్థల ద్వారా కాలుష్య నియంత్రణ మండలి సర్వర్లకు అనుసంధానించామని. శుభ్రమైన ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని, అలాగే నియమావళి అమలును కఠినతరం చేస్తున్నాం అని భట్టి వివరించారు. 2025 పునరుత్పాదక శక్తి విధానం ద్వారా 2030 నాటికి సౌర, గాలి, గ్రీన్ హైడ్రజన్ ద్వారా 20,000 మెగావాట్ల లక్ష్యాన్ని నిర్దేశించాం. ఇది కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు సుమారు 32 శాతం కాలుష్యానికి కారణమవుతున్నాయని ప్రజెంటేషన్ వెల్లడించిందనీ తెలిపారు. నేరుగా వచ్చే ధూళి కణాలపై నియంత్రణ ఉన్నప్పటికీ, వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్ వంటి ఇతర కాలుష్యాలపై మరింత దృష్టి సాధించాల్సిన అవసరం ఉంది అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం ఉదాహరణగా మనం చూశాం. ఒకప్పుడు నగర చివరన ఉన్న పరిశ్రమలు నేడు నివాస ప్రాంతాల మధ్య ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులు ఆర్ఆర్ఆర్ లోపల అనేక ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఉన్నాయి అన్నారు. ఇది రాష్ట్ర ప్రజల భద్రత, ఆరోగ్య పరంగా తీవ్రమైన ప్రమాదాలను సృష్టిస్తుంది అని పేర్కొన్నారు. నివాస ప్రాంతంలో జరిగే పరిశ్రమల ప్రమాదం పెద్ద విపత్తుగా మారవచ్చు అన్నారు. కాబట్టి పరిశ్రమల పునర్వ్యవస్థీకరణ, జోనింగ్ సంస్కరణలు, మెరుగైన భూ వినియోగ ప్రణాళికలను తీవ్రంగా పరిశీలించాలి అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే గాలి నాణ్యత డ్యాష్‌బోర్డును త్వరలో ప్రారంభించాలని భావిస్తున్నాం అని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కాలుష్య ఫిర్యాదులకు వేగంగా స్పందించేందుకు ప్రత్యేక చర్యల బృందాలను ప్రయోగాత్మకంగా ప్రారంభిస్తాం, ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆ కేంద్రాలను విస్తరిస్తాం అన్నారు. ఈ సదస్సు జాతీయ, అంతర్జాతీయ నిపుణులను ఒక వేదికపైకి తీసుకొచ్చింది. వారి అనుభవం, డేటా, ఆవిష్కరణలు మనకు మార్గదర్శకంగా నిలుస్తాయి అన్నారు. సంబంధిత శాఖలన్నీ ఈ ఉత్తమ విధానాలను తెలంగాణ అవసరాలకు అనుగుణంగా అధ్యయనం చేసి అమలు చేయాలని కోరుతున్నాను అని తెలిపారు.

# మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పి.జీవన్ దాస్, పి.మనోహర్

**బుద్వేల్, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ డివిజన్ నుంచి అవకాశం వస్తే తన కుమారునికి సీటు ఇవ్వాలని శివరాంపల్లి కి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి.జీవన్దాస్ కోరారు. ఇదే విషయాన్ని గురువారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి.కార్తీక్ రెడ్డి లను కలసి విజ్ఞప్తి చేశారు. అనంతరం పి. జీవన్ దాస్ మాట్లాడుతూ, మాజీ హోంశాఖ మంత్రి దివంగత పి. ఇంద్రారెడ్డి చేవెళ్ల ఎమ్మెల్యే గా ఉన్నప్పటి నుంచి ఆయన వెంట రాజకీయాలలో ఉన్నామన్నారు. ఆ నాటి నుంచి ఈ నాటి వరకు ఇంద్రన్న కుటుంబం వెంటే ఉంటున్నామని గుర్తు చేశారు. వచ్చే గ్రేటర్ ఎన్నికలలో రాజేంద్రనగర్ డివిజన్ ఎస్సీలకు కేటాయిస్తే తన కుమారుడు పి.మనోహర్ కు అవకాశం కల్పించాలని వారిని కలసి కోరడం జరిగిందన్నారు. సబితా ఇం ద్రారెడ్డి, పి. కార్తీక్ రెడ్డి లను కలసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు పి. జీవన్ దాస్ , పి . మనోహర్, సదాల శ్రీనివాస్ రెడ్డి, బద్దం శ్రీకాంత్ రెడ్డి, పి.పవన్. నాగని అనంద్, ప్రమోద్ లు ఉన్నారు.


తన కుమారుడు పి మనోహర్ తో కలిసి మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ని కలసి న బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పి జీవన్ దాస్


తన కుమారుడు పి మనోహర్ తో పాటు బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి ని కలసిన పి జీవన్ దాస్


క్రీడాకారులకు బహుమతుల ప్రదానం


శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ ఆడుతూ సీ ఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన రాజేంద్రనగర్ తహసిల్దార్ బి రాములు, ఎం ఈ ఓ శంకర్ రాథోడ్ లు

# రాజేంద్రనగర్ మండలంలో సీఎం కప్ క్రీడా పోటీలు

**బుద్వేల్, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

సీఎం కప్ రాజేంద్రనగర్ మండల స్థాయి టోర్నమెంట్, సెలక్షన్ లను గురువారం ఉదయం శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజేం ద్రనగర్ తహసీల్దార్ బి. రాములు, ఎంఈఓ శంకర్ రాథోడ్ లు ప్రారంభించారు. క్రీడాకారులతో కలసి కబడ్డీ ఆడుతు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బి రాములు మాట్లాడుతూ, రాజేంద్రనగర్ మండల స్థాయి జట్లను నైపుణ్యం గల క్రీడా కారులతో ఎంపిక చేసి తాలుకా, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పోటీలలో పాల్గొనే విదంగా చూడాలన్నారు. క్రీడాకారులు మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. చదువు తో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమన్నారు. ఎంఈఓ శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలుగుచేసి శారీరక దృఢత్వాన్ని అందజేస్తాయన్నారు. క్రీడాకారులకు ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు.

**బహుమతుల ప్రదానం**

గురువారం సాయంత్రం క్రీడలలో రాణించిన వారికి బహుమతులను అందజేశారు. కబడ్డీ మె దటి బహుమతిని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బులురు గెలుచుకున్నారు.

ద్వితీయ బహుమతిని రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గెలుచుకున్నారు. బాలికల వాలీబాల్ పోటీలలో మొదటి బహుమతిని మైలార్దేవుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు, ద్వితీయ బహుమతిని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీను నాయక్, వ్యాయమ ఉపాధ్యాయులు, రాజేంద్రనగర్ మండల సీఎం కప్ ఇంచార్జి కేతావత్ గాంగ్య నాయక్, ఫిజికల్ డైరెక్టర్లు. వ్యాయమ ఉపాధ్యాయులు రం గారెడ్డి, బాలస్వామి రెడ్డి, తరుణ్, వెంకట్, ప్రకాశ్, అరుణ్, కార్తీక్, ఉపాధ్యాయులు కడుమూరి సుదర్శన్, సరళమ్మ, ప్రమిద, కామిశెట్టి వెంకటయ్య, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.


రాజేంద్రనగర్ లోని సమ్మక్క సారలమ్మ ఎదుర్కోలు పూజలలో పాల్గొన్న భక్తులు

# రాజేంద్రనగర్‌లో సమ్మక్క సారాలమ్మ ఎదుర్కోలు పూజలు

**బుద్వేల్, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ మానస హిల్స్ ఏవీఎస్ రెడ్డి కాలనీ సమీపంలో గల సమ్మక్క సారాలమ్మ దేవాలయాల వద్ద గురువారం అమ్మవార్లకు ఎదుర్కోలు పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు నీరుడు శ్రీరాములు ముదిరాజ్, పూజారి చంద్రకుమార్ ల ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. రాజేంద్రనగర్ నియోజకవర్గం తో పాటు నగరం నుంచి అనేక మంది భక్తులు సమ్మక్క సారాలమ్మ ఎదుర్కోలు పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఎదుర్కోలు పూజల సందర్భంగా పోతురాజుల విన్యాసాలు, శివసతు ల పూనకాలతో మానస హిల్స్ పరిసర ప్రాంతాలు భక్తి పారవశ్యాన్ని సంతరించుకున్నాయి. రాత్రి 9 గంటల కు అమ్మవార్లు వన ప్రవేశం చేయడం తో పూజా కార్యక్రమాలు ముగుస్తాయని పూజారి చంద్రకుమార్ తెలిపారు.



నామినేషన్ కేంద్రం ను పరిశీలన చేస్తున్న జిల్లా కలెక్టర్

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## సజావుగా నామినేషన్ల స్వీకరణ .. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 29(ప్రభాత ఉదయం):**

జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా జరుపుటకు పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.గురువారం జనగామ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, అభ్యర్థుల దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను, సంబంధిత రిజిష్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్లు సమర్పించే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అలాగే నామినేషన్ పత్రాలకు జతచేవల్సిన ధృవపత్రాలు సరిగా ఉన్నాయా లేదా తనిఖీ చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ లో జాగ్రత్తగా వ్యవహరించాలని అలాగే పలు సలహాలు, సూచనలు చేస్తూ అధికారులకు దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ మున్సిపల్ ఎన్నికలు జరుపుటకు ఈ నెల 27వ తేదిన నోటిఫికేషన్ జారీ చేసిందని గుర్తుచేస్తూ, జనగామ జిల్లాలో జనగామ మున్సిపాలిటీలో 30 వార్డులు, స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీలో 18 వార్డులు మొత్తం 48 వార్డులకు నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. తదనుగుణంగా ఎన్నికలు నిర్వహించుటకు ఈ నెల 28, 29, 30వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయుటకు చివరి తేది అని అన్నారు. నామినేషన్ వేయాలనుకునే అభ్యర్థులు చివరి రోజున హడావుడితో ఇబ్బందులు పడకుండా ముందుగా నామినేషన్లు దాఖలు చేయుటకు వీలుకల్పించుకోవాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులకు ఎమైనా సమస్యలు, అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకునేందుకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామన్నారు. రోజువారిగా దాఖలు అయిన నామినేషన్ల వివరాలను టి-పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణలో జరుపుటకు రిటర్నింగ్ అధికారులను, నోడల్ అధికారులను, ఫ్లయింగ్ స్క్వాడ్ , ఇతర బృందాలను ఇప్పటికే నిమించామని, సిబ్బందికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సినల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వేముల మల్లేష్

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలసిన వేముల మల్లేశ్

**బుద్వేల్ జనవరి 29 (ప్రభాత ఉదయం)**

: బుధవారం రాత్రి నగరానికి వచ్చిన కేంద్ర హోం శాఖ సహయ మంత్రి బండి సంజయ్ ను బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు వేమ ల మల్లేశ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. న్యూ ఢిల్లీ నుంచి వచ్చిన ఆయన గచ్చిబౌళి లోని అచ్చంపేట్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నివాసానికి రాగా అక్కడ వేముల మల్లేశ్ ఆయనను కలసి సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని బండి సంజయ్ సూచించినట్లు వేముల మల్లేశ్ తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలసిన వారిలో యువమోర్చా నాయకులు మాగని శివ, వేముల శశిధర్ లు ఉన్నారు.

# ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

**బుద్వేల్, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

ఇంట్లో ఎవరు లేని సమయంలో ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వివరాలను మైలార్దేవుపల్లి ఎస్ఐ రవీందర్ రెడ్డి వెల్లడించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన స్వప్నాదేవి (38), ముఖేశ్ కుమార్ లు భార్యభర్తలు. బ్రతుకుదెరువు కోసం నాలుగు సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి భర్త పిల్లలతో కలసి బాబుల్ రెడ్డినగర్ లో ఉంటున్నారు. స్వప్నాదేవి కాటేదాన్ పారిశ్రామిక వాడలో దినసరి కూలిగా పనిచేస్తుండగా, ఆమె భర్త సికింద్రాబాద్ లో ఎలక్ట్రిషియన్ గా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో స్వప్నా దేవి ప్యాన్ కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పిల్లలు స్కూల్ కు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చి చూడగా లోపలి నుంచి గడియ పెట్టి ఉంది. ఎంత పిలిచిన తలుపు తీయకపోవడంతో ఆ చిన్నారులు ఇంటి యజమాని శ్రీనివాస్ కు సమాచారం ఇచ్చారు. ఇంటి యజమాని వచ్చి కిటికి నుంచి చూసే సరికి స్వప్నా దేవి ప్యాను కు ఉరి వేసుకుని కనిపించింది. పోలీసులకు సమాచారం అందించడంతో మైలార్దేవపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమారం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజేంద్రనగర్ మండల వాసి గుండాల ప్రణయ్ కుమార్

**బుద్వేల్, జనవరి 29 (ప్రభాత ఉదయం)**



రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ బస్తీకి చెందిన గుండాల ప్రణయ్ కుమార్ వ్యవసాయ శాస్త్రంలో ఉన్నత విధ్యను అభ్యసించి పీహెచ్ డీ పూర్తి చేశారు. రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం లో బీఎస్సీ అగ్రికల్చర్, ఎంఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేసిన ఆయన చత్తీస్ ఘడ్ రాయ్ పూర్ లోని ఇందిరాగాంధీ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్ డి పూర్తి చేసి పట్టాను అం దుకున్నారు. వృక్ష ప్రజనన విభాగంలో ఆయన పీహెచ్ డీ పట్టా పొందారు. వరి లో దిగుబడి, పోషక లక్షణాల కోసం జన్యు అను స్థాయి లక్షణ నిర్ధారణ, పరిమాణాత్మక లక్షణాలను నియం త్రించే జన్యు స్థానాలపై పరిశోధన చేసి అధిక దిగుబడి, అధిక పోషక విలువలు కలిగిన నూతన వంగడాల రూపకల్పనలో శాస్త్రీయపరమైన పరిశోధనలు చేసి విశిష్ట గుర్తింపు పొందారు.

**పలువురి అభినందనలు :**

రాజేంద్రనగర్ లో సాదారణ కుటుంబంలో జన్మించిన గుండాల ప్రణయ్ కుమార్ ఉన్నత విధ్యను అభ్యసించి పీహెచ్‌ఎ పట్టాను అందుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, బస్తీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. డాక్టర్ గుండాల ప్రణయ్ కుమార్ ను అభినందనలతో ముం చెత్తారు.


రాజేంద్రనగర్ మానస హిల్స్ సమీపంలో ని సమ్మక్క సారాలమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కె రఘుగౌడ్, ఎ మాధవరెడ్డి, పి.సుధాకర్ గౌడ్, కరణం రఘు ముదిరాజ్ తదితరులు. చిత్రంలో ఆలయ పూజారి చంద్రకుమార్ లను చూడవచ్చు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం

# మేడారం జాతరలో కనిపించని "మంత్రి కొండా సురేఖ"

**దేవాదాయ శాఖను లీడ్ చేస్తున్న సురేఖ జాతరకు దూరంగా ఉండటం పట్ల భిన్న వాదనలు**

**మంత్రి సురేఖకు జిల్లా ఇంచార్జీ మంత్రి పొంగులేటి తో మొదటి నుంచి వివాదాలు**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

మేడారం మహా జాతరలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కనిపించకపోవడం చర్చకు దారి తీసింది. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగు తున్న ఈ ఉత్సవానికి ఆమె దూరంగా ఉండటం పట్ల అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఇంచార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క జాతర పనులు ప్రారంభం నుంచి పర్యవేక్షిస్తూ వస్తున్నారు. సీతక్క జాతర ప్రారంభానికి రెండు రోజుల ముందు నుంచి మేడారం లోనే ఉంటూ ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు. అంతే కాకుండా మంత్రులు పొంగులేటి, అడ్లూరి లక్ష్మణ్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్లను దర్శించుకు న్నారు. కానీ జిల్లాకు చెందిన



మంత్రి, అందులో దేవాదాయ శాఖను లీడ్ చేస్తున్న సురేఖ జాతరకు దూరంగా ఉండటం పట్ల భిన్న వాదనలు వినిపిస్తు న్నాయి.

**విభేదాలే కారణమా..?**

మంత్రి కొండా సురేఖకు జిల్లా ఇంచార్జీ మంత్రి పొంగులేటితో మొదటి నుంచి వివాదాలు కొనసా గుతున్నాయని ప్రచారంలో ఉంది. మేడారం జాతర అభివృద్ధి పనుల సందర్భంగా వీరి మధ్య అంతర్లీనంగా ఉన్న విభేదాలు బహిర్గతమయ్యా యి. పొంగులేటి కమీషన్ల కోసం తన అనుచరులకు కాంట్రాక్టులు కట్టబెట్టాడని సురేఖ ఆరోపించారు. ఈ వ్యవహారం అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. ఈ మేరకు పార్టీ పెద్దల జోక్యంతో వారి మధ్య వివాదానికి తెరపడింది. కానీ ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు గమనిస్తే అది తాత్కాలికమే అనే విషయం స్పష్టం అవుతుంది. జాతర ప్రారంభానికి ముందు నుంచి గాని ఈ రెండు రోజుల నుంచి గాని మంత్రి సురేఖ మేడారంలో కనిపించ కపోవడం కొత్త చర్చకు దారి తీసింది. ప్రముఖులు జాతరకు వచ్చి ఆ తల్లులను దర్శించుకునే నిమిత్తం జారీ చేసే వివిఐపి, విఐపి పాస్‌ల విషయంలో సైతం ఆమెను నిర్లక్ష్యం చేసినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఆమె అభిమానులు, కార్యకర్తలకు అసహానానికి గురైనట్లు సమాచారం. ఈ మేరకు మంత్రి సురేఖతో పాటు ఆమె వర్గీయులు మేడారం జాతరకు దూరంగా ఉన్నట్లు జోరుగా ప్రచారం కొనసాగు తుంది.



## పవిత్ర రంజాన్‌కు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 29(ప్రభాత ఉదయం):**

పవిత్ర రంజాన్ కు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనగామ ఆర్డీవో గోపి రామ్, స్టేషన్ ఘన్‌పూర్ ఏసిపి భీమ శర్మ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన జరిగింది. వచ్చే నెల 18 తేదీ నుంచి ప్రారంభం కానున్న రంజాన్ మాసం నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్యా, ఆరోగ్యం, ఆర్ అండ్ బీ, విద్యుత్, పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 18 తేదీ కల్లా అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈద్గాల వద్ద తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. తాగునీరు అవసరమైన చోట్ల అదనంగా నీటి ట్యాంకర్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మసీదుల వద్ద చెత్త డబ్బాలను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రాత్రి 11:30 గంటల వరకు దుకాణాలు నిర్వహించుకోవచ్చని వెల్లడించారు. అలాగే దుకాణాల వద్ద ఆహార భద్రత నియమనిబంధనలను తప్పకుండా అనుసరించాలని, వివిధ పదార్థాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, లేనిచో కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. మతపెద్దలు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. వాట్సాప్ అప్ గ్రూపును ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డాక్టర్ బి విక్రమ్ కుమార్, తహసీల్దార్లు, జిల్లా అధికారులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ డివిజన్‌ను ఉత్తమ డివిజన్‌గా తీర్చిదిద్దుతా

**రజిత పరమేశ్వర్ రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ డివిజన్ ) జనవరి 29 ( ప్రభాత ఉదయం):-**

ఉప్పల్ డివిజన్లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఉత్తమ డివిజన్ గా తీర్చిదిద్దుతానని స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం ఉప్పల్ డివిజన్ పరిధిలోని కేటీఆర్ నగర్ కాలనీ లో స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందమూల పరమేశ్వర్ రెడ్డలు పాదయాత్ర చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కై దశలవారీగా పనులు చేపట్టి ఉత్తమ డివిజన్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. డివిజన్ అభివృద్ధిలో భాగంగా పనులు చేపట్టి కాలనీలలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని కెటీఆర్ నగర్ కాలనీలలో సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. కాలనీలలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా వారు చెప్పారు. కాలనీలో సిసి రోడ్డు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలోనే కేటీఆర్ నగర్ కాలనీలో సిసి రోడ్డు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపడుతామని కాలనీ వాసులకు వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈ వెనీల్ గౌడ్, ఏ ఈ రాజ్ కుమార్, కేటీఆర్ కాలనీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, నరసింహా, కాంతారావు,తిక్క రెడ్డి, వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, సందీప్, భాస్కర్, సల్ల ప్రభాకర్ రెడ్డి, నరసింహ, ప్రసాద్,జగన్, పవన్, ఎండి నజీర్,హర్ జనార్ధన్ రెడ్డి, రాధమ్మ, సత్యమ్మ, రేణుక, పద్మ,శారద, శివకుమార్, బాలు, నాగరాజు, కాంతారావు, లక్ష్మణ్, బక్కయ్య, మల్లేష్, ఐదారు గౌస్, భాయ్ అయ్యా, పవన్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ యాంత్రాల కొనుగోలుపై 40% నుండి 50% వరకు సబ్సిడీ



పవర్ టిల్లర్



సీడ్ డ్రిల్

**అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**వ్యవసాయ యాంత్రీకరణ పథకం లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 29(ప్రభాత ఉదయం):**

జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, డిఆర్డిఓ, ఏపీఎం లతో జిల్లా కలెక్టర్ గురువారం ఆన్లైన్ మీటింగ్ నిర్వహించారు. ఎస్ఎంఏఎం పథకంలో భాగంగా జనగాం జిల్లాకు 2025-26 సంవత్సరానికి గాను వానాకాలంలో 2.73 కోట్ల బడ్జెట్ కేటాయించినారు, ఈ పథకంలో బ్యాటరీ పంపులు, తైవాన్ పంపులు, రోటవేటర్లు, విత్తనాలు నాటే మిషన్లు, కేజీ వీల్స్, కలుపు తీసే యంత్రాలు, గడ్డికట్టె యంత్రాలు,పవర్ టిల్లర్ పరికరాలు మంజూరయ్యాయి. రైతులకు నచ్చిన పరికరాన్ని పరికరాన్ని ఎన్నుకొని సంబంధిత కంపెనీలకు రాయితీ పోను మిగతా డబ్బులు డీడీలు చెల్లించాల్సి ఉంటుంది. సంబంధిత వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు కు దరఖాస్తులు ఇచ్చిన యెడల లక్ష లోపు ధర ఉన్న పరికరాలను మండల కమిటీ, లక్ష కన్నా ఎక్కువ విలువ గల పరికరాలను జిల్లా కమిటీ ద్వారా లబ్దిదారుల ఎంపిక చేయాల్సి ఉంటుంది. జిల్లాలో ఇప్పటికి పథకం అమలు లో పెద్దగా పురోగతి లేనందున. వ్యవసాయ అధికారులు మండలాల్లో ఉన్న ఇతర శాఖల అధికారుల సమన్వయం తో వెంటనే తగు చర్యలు చేపట్టి గ్రామాల్లో అవగాహన కల్పించి రైతులకు లబ్ది చేరేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గారు ఆదేశించారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం వ్యవసాయ యాంత్రీకణను ప్రొత్సహించడం, తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పనులు పూర్తి చేసుకుని ఉత్పాదకతను పెంచితే, రైతులు ఆర్థిక అభివృద్ది చెందుతారని అన్నారు. సన్న, చిన్నకారు, మహిళలకు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం, సాధారణ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం ద్వారా ముఖ్యంగా చిన్న రైతులు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయంలో మంచి లాభాలను పొందవచ్చని అన్నారు. ఈ పథకం ద్వారా రైతులు వ్యవసాయ యాంత్రిక పరికరాలను కొనుగోలు చేసి ఆర్థికంగా లబ్ది పొందాలని కలెక్టర్ తెలిపారు.




విజేతలకు బహుమతులు అందిస్తున్న ముఖ్య అతిథి.

## గచ్చిబౌలిలో ఘనంగా ముగిసిన 8వ రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**శేరిలింగంపల్లి : జనవరి 29, (ప్రభాత ఉదయం)**

గచ్చిబౌలి అథ్లెటిక్స్ స్టేడియంలో పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అద్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ సహకారంతో నిర్వహించిన 8వ రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ - 2026 పోటీలు అత్యంత ఘనంగా ముగిసాయి. ఈ క్రీడా సంబరాలకు తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ. సోనిబాలా దేవి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరిపాటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిధులు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక వైకల్యాన్ని ప్రతిభతో జయించి క్రీడా మైదానంలో పట్టుదల ప్రదర్శిస్తున్న క్రీడాకారులను అభినందించారు. దివ్యాంగ క్రీడాకారులకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి విచ్చేసిన 280 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పోటీ పడ్డారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని త్వరలో ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరగనున్న 24వ జాతీయ స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేసినట్లు చెప్పారు. పారా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శేఖర్ విస్లావత్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన జీవంజి దీప్తి లాంటి క్రీడాకారుల ప్రస్థానం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే పారా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి గాడిపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ ఈ మెగా ఈవెంట్ విజయవంతానికి సహకరించిన హోప్ ఫౌండేషన్ ఫౌండర్ విజయ్, హెలెన్ కెల్లర్ ఇన్స్టిట్యూషన్ అధినేత పటాన్ లయన్ ఉమ్మర్ ఖాన్, గచ్చిబౌలి స్టేడియం అడ్మినిస్ట్రేషన్ ఇన్‌చార్జ్ కన్నం మధు, సోషల్ యాక్టివిస్ట్ హుస్సేన్, అసోసియేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఐసీ మెంబర్ సింగరాపు బాబు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ వి. రామస్వామి, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అడ్వైజర్ తలారి సంజీవయ్య, ట్రెజరర్ నూకరాజు పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.



## రవాణా శాఖ ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్‌పై అవగాహన

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 29(ప్రభాత ఉదయం):**

జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా జనగామ జిల్లా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్ పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ లు మహేష్ గౌడ్, శ్వేతా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని మైనర్లు వాహనం నడిపితే జరిగే పరిణామాలు గురించి వివరించారు. ఒకవేళ మైనర్లు వాహనాలు నడిపితే అధికారులు తీసుకుని చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేష్, హోంగార్డ్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పొదుపు సంఘాలు ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి:

**డిసి బోగేశ్వర్లు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 28 ( ప్రభాత ఉదయం)**

మహిళా సంఘాలు ప్రజాస్వామ్యబద్ధంగా నడిపించుకోవాలని అల్వాల్ సర్కిల్ డిసి భోగేశ్వర్లు అన్నారు. గురువారం అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో డిసి బోగేశ్వర్లు ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాలు ప్రతి మహిళను చేర్పించడమే కాక వీలైనంత వరకు సంఘంలో కొనసాగేటట్లు చూడాలని అన్నారు. పొదుపు సంఘాలు ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించబడతాయని అన్నారు. పొదుపు సంఘాలు చిన్న మొత్తాలను కూడబెట్టుకొని ఆర్థికంగా బలపడేందుకు దోహదపడుతుంది అని చెప్పారు. ముఖ్యంగా మహిళలు వీటి ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పొందుతూ తక్కువ వడ్డీకి రుణాలు తీసుకొని వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా బలపరచడానికి ఎంతో మేలు చేస్తాయని తెలియపరిచారు. 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరిని పొదుపు సంఘాల లో చేర్పించేందుకు కృషి చేయాలని ఆర్పీలకు సూచించారు. పొదుపు సంఘాలలో వికలాంగులకు అవకాశం కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పిఓ ప్రవీణ్ కుమార్, సీఈవో స్వరూప, సురేష్ నాయక్, ఆర్పీలు పాల్గొన్నారు.

# కంచే చేను మేస్తే కాపాడేదెవరు?

**హాఫీజ్‌పేట్‌లో 'ఖాకీ' అండతో సర్కార్ భూమి స్వాహా!**

**సర్వే నంబర్ 150 ముసుగులో 151 కబ్జా.. మాజీ సీఐపై 'జనం కోసం' సంచలన ఆరోపణలు!**

**శేరిలింగంపల్లి : జనవరి 29, (ప్రభాత ఉదయం)**

ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన ఖాకీ తన పలుకు బడితో కబ్జాకు ప్రయత్నస్తున్నాడు. కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా వెనుక పోలీసు అధికారిఉన్నాడని ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ కబ్జా పర్వం ఎక్కడో మారుమూల ప్రాంతం అనుకుంటే మట్టిలో కాలు వేసినటే. హైటెక్ సిటీకి కుత వేటు దూరంలోని శేరిలింగంపల్లి మండలం హాఫీజ్ పేటలో జరంగుతున్న కబ్జా పర్వం. "కంచే చేను మేసిందన్న చందంగా.." రక్షించాల్సిన వారే భక్షకులుగా మారితే ఇక సామాన్యుడికి దిక్కెవరు? ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత గల ఉన్నతాధికారులే కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్న వైనం ప్రభుత్వ భూమి ఇప్పుడు అక్రమార్కుల కోరల్లో చిక్కుకుంది. హాఫీజ్‌పేట్‌లోని సర్వే నంబర్ 150లో అనుమతులు పొంది, పక్కనే ఉన్న సర్వే నంబర్ 151లోని ప్రభుత్వ భూమిని (రేగులకుంట) ఆక్రమించి నిర్మాణాలకు తెరలేపారు. ఇది కేవలం పొరపాటున జరిగిన ఆక్రమణ కాదని ఒక పక్కా ప్లాన్ ప్రకారం జరిగిన 'బై నంబర్' దందా అని 'జనం కోసం' స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఆధారాలతో బయటపెట్టారు. సర్వే నంబర్ 150లో ఉన్న స్థలానికి అనుమతి తీసుకోని పక్కనే ప్రభుత్వ స్థలంలో నిర్మాణా చేస్తున్నారు. ఆ అనుమతిని అడ్డం పెట్టుకుని విలువైన సర్వే నంబర్ 151లోకి అక్రమంగా చొరబడి నిర్మాణాలు చేస్తున్నారు. ప్రభుత్వ రికార్డుల్లో స్పష్టంగా ఉన్న భూమిని ఆక్రమిస్తుంటే అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారో అర్థం కావడంలేదు.


ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మస్తున్న అక్రమ నిర్మాణం.


అధికారులు పిర్యాదు చేస్తున్న "జనం కోసం" స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి.

కసిరెడ్డి భాస్కరరెడ్డి ఫిర్యాదుపై స్పందించిన అధికారులు చర్యలు తీకుంటామని హామీ ఇచ్చారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, జీహెచ్ఎంసీ సర్కిల్ 48,మియాపూర్ డిప్యూటీ కమిషనర్, ఏసీపీ అక్రమ నిర్మాణపై పిర్యాదు చేశారు. రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి ఈ వ్యవహారంపై స్పందించి తక్షణమే హాఫీజ్‌పేట్ సర్వే నంబర్ 151 రేగులకుంట ప్రభుత్వ భూమిని కాపాడాలని శేరిలింగంపల్లి తహసీల్దార్‌ను ఆదేశించారు.ప్రభుత్వ భూమి అంటే ఎవరి అబ్బసొత్తు కాదు... అది ప్రజల ఆస్తి.. ఒక్క గజం భూమి కూడా అక్రమార్కుల పాలు కాకుండా 'జనం కోసం' పోరాడుతుందని కసిరెడ్డి భాస్కరరెడ్డి వివరించారు.

**మాజీ సీఐ హస్తం? ఖాకీ నీడలో కబ్జా పర్వం**

ఈ భూదంద వెనుక ఒక కీలకమైన అధికారిహస్తం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో మియాపూర్ ప్రాంతంలో సీఐగా పనిచేసి పదోన్నతి పొంది. ప్రస్తుతం నార్కోటిక్ విభాగం విధులు నిర్వహిస్తున్న సదరు అధికారి ఈ కబ్జాకు పూర్తిస్థాయిలో అండదండలు అందిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక పోలీసు వ్యవస్థను, రెవెన్యూ యంత్రాంగాన్ని తన ప్రభావంతో మేనేజ్ చేస్తున్నట్లు ప్రజలు చెవులు కోరుకుంటున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల విలువ చేసే హాఫీజ్‌పేట్ భూములపై కన్నేసిన గద్దలను తరిమికొట్టాల్సిన సమయం అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలి కోరారు.

**బై నంబర్ పేరిట ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలి**

కబ్జాకు సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. 'జనం కోసం' చేస్తున్న ఈ పోఊరాటం కేవలం ఒక సర్వే నంబర్ కోసమే కాదు, ప్రభుత్వ ఆస్తులను కాజేయాలనుకునే ప్రతి ఒక్కరికీ ఒక హెచ్చరికగా భాస్కర్ రెడ్డి చెప్పారు.




## సమ్మక్క జాతరలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న సీతక్క

**మంత్రి సీతక్క మీ పద్ధతి మార్చుకో**

**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న**

**కూకట్ పల్లి, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో మంత్రి సీతక్క తోటి మంత్రులను కించపరిచే విధంగా ఏకపక్ష నిర్ణయాలతో వెళ్తుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న అన్నారు. గురువారం ఉప్పల్ లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల రవి కుమార్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడి పాపన్న మాట్లాడుతూ మేడారం జాతరకి వరంగల్ నుండి మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు తోటి మంత్రుల ఫోటోలు లేకుండా మంత్రి సీతక్క తమ ఫ్లెక్సీలు మాత్రమే ఏర్పాటు చేయించుకున్నారు. వారి కుటుంబ సభ్యుల ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి, ప్రజాధనం దుర్వినియోగానికి సీతక్క పాల్పడుతోంది. నూట యాభై కోట్ల ప్రజా ధనంతో నిర్వహిస్తున్న గిరిజన జాతరలో మంత్రి సీతక్క ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు గిరిజన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల ఫొటోలు లేకుండా తన కుటుంబ సభ్యుల ఫ్లెక్సీలతో వంద కిలోమీటర్ల వరకూ బ్యానర్లు వేశారు. దళిత మంత్రులను అవమానించి దళితుల మనోభావాలు దెబ్బ తీసిన మంత్రి సీతక్క క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క పద్ధతిని మార్చుకొని అందరినీ కలుపుకొని వెళ్లాలన్నారు.



## ఆలయ వార్షికోత్సవ పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.చంద్రారెడ్డి

**పటాన్ చెరు, జనవరి 29 (ప్రభాత ఉదయం):**

బొల్లారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీ బసవ లింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాల నిర్వహణ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.చంద్రారెడ్డి గురువారం ఆలయాన్ని దర్శించుకున్నారు. బసవలింగేశ్వర స్వామి, లక్ష్మి నరసింహ స్వాములను చంద్రారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 10, 11, 12 తేదీలలో మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆలయ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు కాటారం శ్రీను, సత్తయ్య, కృష్ణ, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం: డైరెక్టర్ నరసింహులు

**మెహదీపట్నం, జనవరి29(ప్రభాత ఉదయం)**



రాబోయే వేసవిలో విద్యుత్ వినియోగదారులు సరఫరాకు అంతరాయం గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్) నరసింహులు తెలిపారు. గురువారం విద్యుత్ సంస్థ నిర్వహిస్తున్న ప్రజా బాటలో భాగంగా మెహదీపట్నం డివిజన్ పరిధిలోని మాసబ్ ట్యాంక్ సెక్షన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో సెంట్రల్ సర్కిల్ ఎస్ ఇ చంద్రమోహన్, మెహదీపట్నం డివిజన్ డి ఈ సుధీర్, ఏడిఈ బి క్యు నాయక్, ఇంచార్జ ఏఈ శ్రీనివాసరావులత కలిసి వివిధ ప్రాంతాలలో పర్యటించి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నరసింహులు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా బాట నిర్వహిస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ ప్రాంతాలలో ఉన్న సమస్యలను స్థానిక అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటారన్నారు. ఎస్ ఈ చంద్రమోహన్ మాట్లాడుతూ... ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి నాణ్యమైన, నిరంతర విద్యుత్తు వినియోగదారులు సరఫరా చేస్తుందని వినియోగదారులు బిల్లులను సకాలంలో చెల్లించి సంస్థ అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం విద్యుత్ సిబ్బందికి కిట్లను అందజేశారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**కేటిదొడ్డి, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను గురువారం కేటిదొడ్డి పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.శ్రీనివాసులు తెలిపారు. కర్ణాటక నుండి కొండాపురం కు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న క్రమంలో పోలీసులు ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని, ట్రాక్టర్ డ్రైవర్ , ఓనర్ పై కేసు నమోదు చేశారు.





## జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశంని మర్యాదపూర్వకంగా కలిసిన జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజక వర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జగద్గిరిగుట్ట పోలీస్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశం ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, స్వీట్లు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం సిఐ వెంకటేశం మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఎల్లప్పుడూ ప్రజలకు సహకరిస్తూ కృషి చేస్తారని అధికారులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జీ నర్సింగ్ రావు, ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, గణేష్ రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## యువత ఉపాధి రంగాలపై దృష్టి సారించి ఆర్థికంగా బలపడాలి: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( కుషాయిగూడ ) జనవరి 28 ( ప్రభాత ఉదయం)**

విద్యావంతులైన ప్రతి ఒక్కరు ఉపాధి రంగాలపై దృష్టి సారించి ఆర్థికంగా బలపడాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కుషాయిగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన టేస్టీ, టెండర్ కట్స్ చికెన్, మటన్ షాపును ఎమ్మెల్యే రాగిడి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతులైన ప్రతి ఒక్కరు నిరుద్యోగులుగా మారకుండా ఉపాధి రంగాలపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ప్రజలకు నాణ్యమైన మాంసాహార ఉత్పత్తులు అందుబాటులోకి రావడం సంతోషకరమని చెప్పారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఇటువంటి వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు చికిత్స నిమిత్తం ఎల్ఓసి పత్రాన్ని అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ కి చెందిన కర్క సాయి ప్రసాద్ చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,10,000/- రూపాయల ఎల్ఓసి పత్రాన్ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ గురువారం కూకట్ పల్లి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్దిదారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్, జెల్ల రాము, అడివయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతర సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు నేడు సెలవు

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 29(ప్రభాత ఉదయం):**

మేడారం మహా జాతర సందర్భంగా ఈ నెల 30వ తేదీ నేడు జనగామ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యా సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ స్థానిక సెలవుకు బదులుగా ఫిబ్రవరి 14వ తేదీ (రెండవ శనివారం) ను పనిదినంగా పరిగణించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు, విద్యా సంస్థల యాజమాన్యాలు ఈ విషయాన్ని గమనించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# 181 సర్వే నెంబర్‌లో అనుమతులు లేని ఇళ్ళు కూల్చివేసిన అధికారులు





**బాధితులను పరామర్శించిన నాయకులు**

**పటాన్ చెరు,జనవరి 29 (ప్రభాత ఉదయం):**

అనుమతులు లేకుండా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజీపల్లి గ్రామ శివారులోని 181 సర్వే నెంబర్ లో నిర్మిస్తున్న సుమారు పది ఇంటి నిర్మాణం పునాదులను, రెండు ఇళ్ళను కూల్చివేశారు.అటవీశాఖ, రెవెన్యూ అధికారుల పిర్యాదులతో బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి బందోబస్తు మధ్య గురువారం తెల్లవారుజామున కూల్చివేతలు చేపట్టారు. ఈక్రమంలో నిర్మాణదారులు కూల్చివేతలకు అడ్డంకులు కల్పించడంతో పాటు అటవీ శాఖ సిబ్బందిపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఇద్దరు అటవీ శాఖ సిబ్బందికి గాయాలయ్యాయి. ఈమేరకు అటవీ, రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఫిర్యాదుపై ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం రవీందర్ రెడ్డి తెలిపారు.

**నిర్వాసితులను పరామర్శించిన నాయకులు**

గడ్డపోతారం మునిసిపల్ పరిధిలోని ఖాజీపల్లి గ్రామంలో తెల్లవారుజామున మూడు గంటల సమయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసు బలగాలతో కలిసి నిరుపేదల ఇళ్లను కూల్చడం పై స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇచ్చిన సమాచారంతో ఎమ్మెల్సీ అంజిరెడ్డి,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ,సంఘటన స్థలాన్ని పరిశీలించి రెవెన్యూ , అటవీ శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే కూల్చివేతలు ఆపి ప్రజలకు న్యాయం జరిగే విధంగా పనిచెయ్యాలని కోరారు. నిర్వాసితులను పరామర్శించిన వారిలో బొల్లారం డివిజన్ బిజెపి అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు గద్దె నర్సింహా,ఆకుల నవీన్ , కొండ రాజు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు హిమాయత్ సాగర్‌లో విద్యుత్ సరఫరాల అంతరాయం



**బండ్లగూడ, జనవరి 29(ప్రభాత ఉదయం)**

హిమాయత్ సాగర్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శుక్రవారం సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని గంధంగూడ , అప్పా సబ్‌స్టేషన్‌లలో పరిధిలో ఉదయం 10:00 గంటల నుండి 13:00 గంటల వరకు, గంధంగూడ సబ్–స్టేషన్ కాళీ మందిర్ ఫీడర్ పరిధిలో సింధు లోయ, సంజ్ఞ గాంధీ నగర్, భవానీ కాలనీ, బైరాగిగూడ, శివ సాయి నగర్, సుబ్రహ్మణ్య కాలనీ, రంగా రెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, వాల్మీకోని, గంధంగూడ గృహాలు,

**సన్ సిటీఫీడర్ పరిధిలో**

హిమగిరినగర్, గంధంగూడ, వెస్ట్ ఎండ్ కాలనీ, శాంతి నగర్, లక్ష్మీ నగర్, హైదర్‌షాకోట్ విలేజ్, వాంటేజ్ ఫీడర్ పరిధిలో వనటేజ్ కాంప్లెక్స్ , పక్కనే ఉన్న మెరాకి విల్లాస్,

**హైదర్‌షాకోట్ ఫీడర్ పరిధిలో**

వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రస్తా నగర్, తిరుమల గార్డెన్, రాధ రీట్‌పర్స్ ఫేజ్–××, పావని హార్మోనీ విల్లాస్, బచ్‌పన్ స్కూల్, పాఠశాల, పాఠశాల,

బాగ్యనగర్ ఫీడర్ పరిధిలో నర్సా రెడ్డి కాలనీ, పద్మశ్రీ హిల్స్, బాగ్యానగర్ కాలనీ, రాధా నగర్, కేకే –3, రాధానగర్ ఫేజ్–×, హీరా కాలనీ, ఇంద్రారెడ్డి కాలనీ , కేకే నగర్ ఫీడర్ పరిధిలో

సాయి బాలాజీ నగర్, ఫీల్ గుడ్ హోమ్స్, కేకే2, కేకే–4. విఘ్నేశ్వర కాలనీ, బృందావన్ కాలనీ, గ్రీన్ ఫార్మ్ కాలనీ, కార్వెల్ హోమ్స్, గంధంగూడ గ్రామం, శ్రీనివాస కాలనీ, తిరుమల హిల్స్ కాలనీ,మధ్యాహ్నం 14:00 నుండి 17:00 గంటల వరకు

అప్పా సబ్–స్టేషన్ పరిధిలో టీజీపీఏ క్యాంపస్, నివాస క్వార్టర్లు, దర్గా ఫీడర్ పరిధిలో

హిమాయత్‌సాగర్ గ్రామం, గెస్ట్ హౌస్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి నివాస కాలనీ, హిమాయత్‌సాగర్ ఫీడర్ పరిధిలో ఐఏఎస్ అన్వర్ నివాసం, ఆర్‌కే ఫార్మ్ హౌస్, టోల్ ప్లాజా, హిమాయత్‌సాగర్ గ్రామం, గెస్ట్ హౌస్, అజీజ్ నగర్ ఫీడర్ పరిధిలో

అజీజ్ నగర్ జీవీకే, హెర్బల్ గార్డెన్, రామ్ చరణ్ ఫార్మ్ హౌస్, శివాజీ అగ్రికల్చర్ డీటీఆర్, శ్రీమాత, ఆనంద నిలయం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా మెలిపివేస్తున్నట్లు ఆయన పేరు కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# ముక్కురా గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

## అగ్ని ప్రమాదాలు జరగడం బాధకరం




**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 29 (ప్రభాత ఉదయం)**

ఇచ్చోడ మండలం ముక్కురా గ్రామంలో విద్యుత్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన ఉప్పరి విజయ్ కుటుంబానికి చెందిన ఇల్లు రాత్రి సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదం సంభవించిన సమయంలో ఇంటిలో నలుగురు కుటుంబ సభ్యులు నిద్రిస్తున్నారు. ప్రమాదంలో ఇంటి యజమాని ఆనంద్ రావుకు ఎడమచేతి భాగం కాలిపోయి గాయాలయ్యాయి. ఈ అగ్నిప్రమాదంలో ఇంటిలో ఉన్న ఆహార ధాన్యాలు, టీవీ, కూలర్, బట్టలు తదితర సామగ్రి పూర్తిస్థాయిలో కాలిపోయి బాధిత కుటుంబానికి తీవ్ర ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ విషయం తెలుసుకున్న ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బీసీఎస్సీఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి అన్నెలా లక్ష్మణ్ మహారాజ్ వెంటనే ముక్కురా గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి పరిస్థితిని తెలుసుకొని, ఇచ్చోడ మండల ఎంఆర్‌ఓను చరవాణి ద్వారా సంప్రదించి, తక్షణ నష్టపరిహారంగా పదివేల రూపాయలు , ఆహార ధాన్యాలు అందజేయాలని కోరారు.ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబానికి వెంటనే సహాయం అందించి, పూర్తి స్థాయిలో నష్టపరిహారం మంజూరు చేయాలని లక్ష్మణ్ మహారాజ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రమాదాల్లో బాధితుల పక్షాన ప్రభుత్వం వెంటనే స్పందించి మానవీయంగా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు పొన్నకంటి శేఖర్ మహారాజ్, గ్రామ సర్పంచ్ నజీర్ ఖాన్, ఉపసర్పంచ్ కొత్తూరు భగవాన్, వార్డ్ సభ్యులు తుడుం శేఖర్ తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు.

# గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో కాషాయం జండా ఎగరాలి

**బీజేపీ పార్టీ ఎన్నికల ఇంచార్జి బాబురెడ్డి**

**బీజేపీ అభ్యర్థుల జాబితా విడుదల చేసిన బీజేపీ పార్టీ ఎన్నికల ఇంచార్జి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 29(ప్రభాత ఉదయం)**



గద్వాల మున్సిపాలిటీలో పోటీ చేసే బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల జాబితాను బీజేపీ పార్టీ ఎన్నికల ఇంచార్జి బాబురెడ్డి, జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, యువనాయకురాలు డీకే స్నిగ్ధారెడ్డి బుధవారం వెల్లడించారు. గద్వాల మున్సిపాలిటిలో మొత్తం 37 వార్డులకు గాను 24 వార్డుల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను అధికారికంగా వెల్లడించారు. 1, 2,11,12,13,2122,23,24,25,27, 29,30, వార్డుల అభ్యర్థులను కసరత్తు చేస్తున్నట్లు ఇంకా ఖరారు కాలేదు వారు తెలిపారు.

గద్వాల మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల వార్డులు... వివరాలు

3 వ వార్డు బీసీ జనరల్ –జి.పాండు,
4వ వార్డు ఎస్సీ ఎస్సీ మహిళ –ఎస్ రూబేక,
5 వ వార్డు జనరల్ – జి. నరసింహులు,
6వ వార్డు ఎస్సీ జనరల్ –శాలన్న,
7వ వార్డు జనరల్ కెహరిశంకర్,
8వ వార్డు బీసీ మహిళ–జయలక్ష్మి,
9వ వార్టు జనరల్ శ్రీమన్నారాయణ,
10వ వార్డు జనరల్ మహిళ –ఎ. శిల్ప,
14వ వార్డు జనరల్ –తిమ్మన్న,
15వ వార్డు బీసీ మహిళ –లక్ష్మీ,
16వ వార్డు జనరల్ మహిళ– సమత,
17వ వార్డు జనరల్ –కె. మానస.
18వ వార్డు బిసి మహిళ –కె.అనురాధ.
19వ వార్డు బీసీ జనరల్ –టి. రామాంజనేయులు.
20వ వార్డు బీసీ మహిళ –కె మాధవి.,
26వ వార్డు జనరల్ మహిళ –టి. క్రిష్ణ వేణి,
28వ వార్డు జనరల్ –అమర్నాథ్,
31వ వార్టు ఎస్సి మహిళ –జె. రుతమ్మ,
32వ వార్డు జనరల్ మహిళ–సద్దల జ్యోతి,
33వ వార్టు బిసి మహిళ– బండల పద్మావతి,
34వ వార్డు బిసి మహిళ– బండల రామలక్ష్మి,
35వ వార్డు జనరల్– వీర ప్రకాష్,
36వ వార్డు జనరల్ మహిళ–రజక జయశ్రీ,
37వ వార్డు బీసీ మహిళ ఎస్. మంజుల ఉన్నారు.



# గద్వాలలో పార్టీలు వేరైనా... గూడు మాత్రం ఒకటే

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 29(ప్రభాత ఉదయం)**

దేశంలో నడుస్తున్న రాజకీయం ఒకఎత్తు అయితే గద్వాల నడుస్తున్న రాజకీయాలు మరో ఎత్తు అని గద్వాలలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థుల గూడు ఒక్కటేనని మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ , బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జీ డాక్టర్ ఆంజనేయులు గౌడ్ ఆరోపించారు. గురువారం గద్వాలలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గద్వాల మున్సిపల్ లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ బాసుహన్మంతునాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ తో కలిసి ఆయన ప్రకటించారు. 37 వార్డులకు గాను మొదటి విడతలో 17మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో బీజేపీ పార్టీ, కాంగ్రెస్ వేరు వేరు ఉన్నా అందుకు భిన్నంగా గద్వాలలో బీజేపీ పార్టీ, కాంగ్రెస్ పార్టీల గుర్తులు వేరు వేరు అయిన గూడులు మాత్రం ఒకటే అని అన్నారు. ప్రత్యర్థుల వద్ద ధనబలం, ముఠాబలం ఉండొచ్చు కానీ, తమ వద్ద కార్యకర్తల బలమే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు గద్వాల మున్సిపల్ పీఠాన్ని బహుమతిగా ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ ప్రజా వ్యతిరేక పాలనను సాగిస్తోందని, ఆ పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నాయకులు తెలిపారు. గద్వాల మున్సిపాలిటి ఎన్నికల్లో వివిధ సర్వే సంస్థలు నిర్వహించిన సర్వేల్లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ తగ్గలేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో గద్వాల మున్సిపాలిటి బీఆర్ఎస్ కైవసం చేసుకునేందుకు నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

బీఆర్ఎస్ పార్టీ మొదటి విడత అభ్యర్థుల జాబితా

2వ వార్డు (జనరల్ మహిళ)–కర్నూల్ దివ్య
5వ వార్డు (జనరల్)–చిన్న సంటెన్న
8 వ వార్డు (బీసీ మహిళ)–జయమ్మ
10 వ వార్డు(జనరల్ మహిళ)–చాంద్ బీ
12వ వార్డు(జనరల్ మహిళ)–లత
14వ వార్డు(జనరల్)–రాజ్ కుమార్
16వ వార్డు(జనరల్ మహిళ)–జీ. శశిరేఖ
24వ వార్డు(జనరల్)–రియాజ్
27వ వార్డు(ఎస్టీ)–విజయలక్ష్మి
28వ వార్డు(జనరల్)–కళావతి
29వ వార్డు(బీసీ జనరల్)–శ్రీనివాస్ రెడ్డి,
30వ వార్డు(బీసీ జనరల్)–విజయకుమార్
31వ వార్డు(ఎస్సీ–మహిళ)–ప్రభావతి
32వ వార్డు(జనరల్ మహిళ)రేణుక
33వ వార్డు(బీసీ మహిళ)–స్వేత
36వ వార్డు(జనరల్ మహిళ)–సునీత
37వ వార్డు(బీసీ మహిళ)–మంజులా రాణి

ఈ కార్యక్రమంలో నాయకులు పటేల్ జనార్దన్ రెడ్డి, కోటేష్, బీచుపల్లి, యూసఫ్, శ్రీరాములు, ఎండి మాజ్, ముజీబ్, నరసింహులు, రవి తదితరులు పాల్గొన్నారు.



# సందల్ ఉత్సవాల్లో పాల్గొన్న జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి

**దర్గాలో మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు**

**పటాన్ చెరు, జనవరి 29 (ప్రభాత ఉదయం):**

బొల్లారం డివిజన్ పరిధిలోని బీరప్ప బస్తీలోని మహబూబ్ శుభాని దర్గాలో సందల్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం మైనారిటీ సోదరులు వారిని ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో మైలారం యాదగిరి,శ్రీనివాస్ రాజు,మైనారిటీ సోదరులు ఖాసీం, షాభాజ్ ,ఖాసీం,ఖదిర్,ఆజాం,అజ్జు,అన్వర్,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డపోతారం మున్సిపల్‌లో రెండు రోజుల్లో 61 నామినేషన్లు దాఖలు

**పటాన్ చెరు, జనవరి 29 (ప్రభాత ఉదయం);**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో రెండు రోజులు ముగిసేసరికి మొత్తం 61 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మొదటి రోజు కేవలం మూడు నామినేషన్లు దాఖలు కాగా రెండో రోజు గురువారం 58 నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి 13, బిఆర్ఎస్ పార్టీ నుండి 24, బిజెపి నుంచి 16, ఇతరులు 8 మంది తమ నామినేషన్లను దాఖలు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608